# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.

## రాజ్యములను పరిపాలించుట Ruling the natians (part 2)

జాయిసీ మోరీస్ By Joyce Morris 30/11/2007

దేవుడు తన శక్తిని విడుదల చేయుటకు సిద్ధపడుచూ, ఆయన శక్తి యొక్క ఉపరితలమును మాత్రమే తాకగలుగుచున్న మనలను, తన శక్తి యొక్క లోతులలోనికి తీసుకొని వెళ్ళుటకు ఇష్టపడుచున్నాడని నాతో మాట్లాడియున్నాడు. కీర్తన 42:7 నందు ఆత్మలో లోతైన అనుభవమును పొందుటకు దేవుడు ఆహ్వానించుచున్నాడు. ఆయనలో లోతైన అనుభవమును పొందే కొలది, ముందెన్నడులేని విధముగా ఆయన శక్తి మరియు బలము అభివృద్ధి నొందును. “ఒకే వ్యక్తి ”వలె మనము లోతులోనికి వెళ్ళుదమని దేవుడు చెప్పుచున్నాడు. ఆయన వ్యక్తిని గూర్చి మాట్లాడుట లేదుగాని అనేకమందిని గూర్చి మాట్లాడుచున్నారు. అనగా అనేకమంది కలిసి ఉన్న ఒకదానిని గూర్చి మాట్లాడుచూ, ఒక నూతన వ్యక్తిగా క్రీస్తులో లోతైన అనుభవమును పొందాలని దేవుడు ఆశించుచున్నారు. దానికి కారణం మనము క్రీస్తుతో సహ సృష్టికర్తలము గనుక ఆయన మనలను తనవైపునకు ఆకర్షించుకొనుచున్నారు.

దేవుడు యేమయినా క్రియ చేయునని లేక మనకంటికి కనిపించేదానిని చేయునని తలంచియున్నాము. కాని యెషయా 55:9 లో **“నా తలంపులు మీ తలంపులు వంటివి కావు. మీ త్రోవలు నా త్రోవలు వంటివి కావు. ఇదే యెహోవా వాక్కు. ఆకాశము భూమికిపైన ఎంత ఎత్తుగా ఉన్నదో మీ మార్గముల కంటె నా మార్గములు మీ తలంపులు కంటే నా తలంపులు అంత ఎత్తుగా ఉన్నవి.** దేవుడు ఆదికాండమునకు మనలను తీసుకొని వెళ్ళుచున్నాడు.

ఆదికాండము 1:26 మొదటి సగభాగములో **‘‘దేవుడు– మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము”** ఈ వాక్యము మారలేదు. మిగిలిన సగ భాగము నందు దేవుడు మానవునికి ఈ ప్రపంచమును ఇచ్చి ఈవిధముగా చెప్పియున్నాడు ‘‘వారు సముద్రపు చేపలను, ఆకాశపక్షులను, పశువులను సమస్తభూమిని, భూమిమీద ప్రాకు ప్రతిజంతువును ఏలుదురుగాకని పలికెను”. ఇది ప్రస్తుతము మనము ఉన్న స్థితి. దేవుడు తన కుమారులకు ఈ ప్రపంచమును పరిపాలించుమని ఇచ్చెను. ఇది ఎంతో సులువైనది. ఆయన ఎన్నుకొనిన ప్రజలమధ్య ఆయన తన ప్రభుత్వమును ఏర్పరచుచున్నాడు. దేవుడు మనకు దృశ్యమైన మరియు అదృశ్యమైన ఈలోక రాజ్యములను మరియు తరములను భూజంతువులను, సముద్రపు చేపలను, ఆకాశపక్షులను, ప్రతివిధమైన ప్రాకెడు జంతువులను క్రీస్తువలె ఏలుటకు ఇచ్చుచున్నాడు.

దేవుడు ఒక జనమును ఆయన యొద్దకు పిలిచాడనే విషయాన్ని అర్థంచేసుకొని ఆయన సింహాసనముపై కూర్చుని క్రీస్తు మనసుతో పరిపాలించే స్థితికి మనలను తీసుకొని వచ్చియున్నాడు. మన శరీర సంబంధమైన మనిషి పరిపాలన చేయడుగాని ఆత్మసంబంధమైన మనిషి ఈ సృష్టినంతటిని పరిపాలన చేయును. అసలైన విషయము ఏమిటంటే ఆత్మసంబంధమైన మనుష్యుడు ఇప్పటికీ పరిపాలన చేయుచున్నాడు. మరియు ఈ భూమిమీద ఏదైతే సంపూర్తి కాలేదో, సరియైన రూపమును సంతరించుకోలేదో లేక ఆయన రూపమునకు మరియు ఆయన పోలికకు రూపాంతరము చెందియుండలేదో వాటిలో క్రియ చేయుటకు దేవుడు ఈ భూమిపై సంచారము చేయుచున్నాడు. ఆయన సత్యములోనికి వారిని నడిపించుచు మరియు వారు ఆయనలో ఉండియున్నారని వారికి జ్ఞాపకము చేయుచున్నాడు. అనగా వారు కుమారులుగాను మరియు వారు ఆత్మలో బలపరచడి దేవుని రాజ్యములోను ఆయన సింహాసనముపై కూర్చుని ఆయనతో ఏకత్వమును కలిగియుండాలని మనలను ప్రేరేపించుచున్నాడు. మనము ఈ సృష్టి అంతటిని క్రీస్తు మనసు కలిగి పాలించవలసియున్నది.

శరీరసంబంధమైన మానవుడు ఈ సృష్టిని పరిపాలించుటకు దేవుని సింహాసనముపై కూర్చుని యుండుట జరగదు. ఆత్మసంబంధమైన మానవునికి మాత్రమే ఈ భూమిపై అధికారము కలిగియుండుటకు కారణం మందుగానే దేవుడు అలాగున ఉండుటకు నిర్ణయించియున్నాడు. ఎఫెసీ 1:4-12. **ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకు**

**అనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు తన చిత్తప్రకారమైన దయాసంకల్పము చొప్పున యేసుక్రీస్తు ద్వారా తన కుమారులనుగా స్వీకరించుటకై మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకుని మనము తన ఎదుట పరిశుద్ధులమును, నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడక మునుపే ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొని దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తము వలన మనకు విమోచనయు అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది. కాలము సంపూర్ణమైనపుడు జరగవలసిన ఏర్పాటును బట్టి ఆయన తన దయా సంకల్పము చొప్పున తన చిత్తమును గూర్చిన మర్మమును మనకు తెలియజేసి మనకు సంపూర్ణమైన జ్ఞానవివేచన కలుగుటకు ఆయన కృపను మనయెడల విస్తరింపజేసెను. ఈ సంకల్పమును బట్టి ఆయన పరలోకములో ఉన్నవేగాని, భూమిమీద ఉన్నవేగాని సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చవలెనని తనలోతాను నిర్ణయించుకొనెను. మరియు క్రీస్తునందు ముందుగా నిరీక్షించిన మనము తన మహిమకు కీర్తి కలుగవలెనని దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమును బట్టి మనలను ముందుగా నిర్ణయించి ఆయన యందు స్వాస్థ్యముగా ఏర్పరచెను. ఆయన తన చిత్తానుసారంగా చేసిన నిర్ణయము చొప్పున సమస్త కార్యములను జరిగించుచున్నాడు.** కావున ఆత్మీయ మానవుడు ఇప్పటికే పరిపాలించుట ప్రారంభించియున్నాడు.

ఆది 1:1,2 నందు **“ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. భూమి నిరాకారముగాను, శూన్యముగాను ఉండెను...”** ఆది యందు పదార్థము ఏదియు లేదు. కారణం దేవుని ఆత్మ నుండి కాక ఏదియు జనించియుండలేదు. ఆయన మాటతోను మరియు ఆత్మతోను మాత్రమే దేనినైనా సృష్టించవలసి యున్నది. మరియు ఆయన మొదటిగా సృష్టించిన ప్రతిదానిని ఒక ఆలోచనగా ఆయన మనస్సులో ప్రారంభమాయెను. దేవుడు ప్రతి ఆలోచనను క్రియారూపం దాల్చాలని చెప్పినప్పుడు దేవుని మాట మరియు ఆత్మ బయటకు వెళ్ళి ఆవిధమైన రూపము దాల్చి, దేవుడు ఉద్దేశించిన ఉద్దేశమును కలిగియుండుటకు క్రియ చేసినది. యెషయా 55:11 నుండి దేవుడు చెప్పిన మాట ఏమనగా **“అలాగే నా నోట నుండి వచ్చు వచనమును ఉండును. నిష్ఫలముగా నాయొద్దకు మరలక అది నాకు అనుకూలమైనదానిని నెరవేర్చును. నేను పంపిన కార్యమును సఫలము చేయును”** 1కొరింథి 15:38 నందు **“అయితే దేవుడు తన చిత్తప్రకారము నీవు విత్తినదానికి శరీరము ఇచ్చును”** మరియు రోమా 11:36 నందు ఈవిధముగా చెప్పబడి యున్నది. **“ఆయన మూలమునను, ఆయన ద్వారాను, ఆయన నిమిత్తమును సమస్తమును కలిగియున్నవి.** (అనగా సమస్తమును ఆయన ద్వారా జీవించగలుగుచున్నవి) **యుగయుగముల వరకు ఆయనకు మహిమ కలుగునుగాక. ఆమేన్”.** మరొక మాటలో చెప్పవలెనంటే సమస్తమును దేవుని నుండి కలిగినవి. సమస్తమును దేవుని ద్వారా బయలువెడలుచు వాటికి నిర్ణయించిన ఆయన చిత్తప్రకారం క్రియచేయుచు సమస్తమును క్రీస్తు ద్వారా దేవుని యొద్దకు తిరిగి చేరుచున్నవి.

దేవుడు తన మనస్సులో తలచినవన్నియు వస్తురూపం దాల్చెను. ఇదే ప్రక్రియను దేవుడు ప్రస్తుతదినములలో కూడా చేయుచున్నాడు. ఈ విధముగా జరుగుటలో ప్రత్యేకత ఏమిటంటే వాటిని రాజులు మరియు యాజకుల ద్వారా ఆయన జరిగించుచున్నాడు. ప్రజలు ఎవరైతే అంతిమంగా వారిలో ఉన్న జనములను పరిశీలించుటకు దేవునిని అనుమతిస్తారో వారి ద్వారా ఆయన క్రియను చేయుచున్నాడు. జనములు అనగా మన ఆలోచనలు (దేవుని వాక్యమునకు మరియు ఆత్మకు సరిపడనివి) అవి మన ఊహలు, తలంపులు, ఉద్దేశములు, బోధలు మరియు అబద్దములు మొదలుగునవి మన భాగములలోఉండుటకు అనుమతించాము. మనలోనున్న ఈ ఆలోచనలమీద దేవునికి అధికారము ఇవ్వనంతవరకు మనం ఈలోకరాజ్యములను పరిశీలించలేము. మనలో నున్న ఈ ఆలోచనలను పరిశీలించుటకు దేవునిని అనుమతించినపుడు ఈలోకములోనున్న దేవునికి ఆవిధములైన వారిని పరిపాలించుటకు ఆయన మనలను ఉపయోగించుకొనును. ఇక్కడ మనము చర్చించుకొంటున్న దానినిమీరు గ్రహించుచున్నారా? ఈలోకసంబంధమైన వారి జీవితాలలో తప్పులు సరిదిద్దుటకును, వారిని తిరిగి ప్రభువు యొద్దకు చేర్చుటకును దేవుడు నిన్ను ఉపయోగించబోవుచున్నాడు. దేవుడు కృపగలిగినవాడు.

మనలో జనములు ఉన్నవి. మరియు ఇశ్రాయేలీయులు కూడా వారిలో జనములు ఉన్నవని దేవునికి తెలియును. ద్వితీయోపదేశకాండములోను మరియు యెహోషువ గ్రంథములోను ఆ జనముల వల్ల వచ్చే సమస్యలను గమనించుము. అక్కడ

చెప్పబడిన సమస్యలు ప్రస్తుతం మనకు ఎలాగు వర్తించును అని నీవు అడగవచ్చు. ఈ జనములన్నియు మనసులో ఉండే ఆలోచనలకు ప్రతినిధులుగా ఉన్నవి. యెహోషువ 3:5 నందు ఈవిధముగా చెప్పబడినది– **"మరియు యెహోషువ –రేపు యెహోవా మీమధ్య అద్భుత కార్యములను చేయును గనుక మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనుడని జనులకు ఆజ్ఞ ఇచ్చెను"**

హబక్కూకు గ్రంథము నుండి ఇటువంటి వాక్యభాగమును నేను చదివి అత్యానందం పొందియున్నాను. హబక్కూకు 1:1–5 **"ప్రవక్తయగు హబక్కూకు దర్శనరీతిగా వచ్చిన దైవోక్తి యెహోవా నేను మొరపెట్టినను నీవెన్నాళ్ళు ఆలకింపకుందువు. బలాత్కారము జరుగుచున్నదని నేను నీకు మొరపెట్టినను నీవు రక్షింపక యున్నావు. జగడమును, కలహమును రేగుచున్నవి. అందువలన ధర్మశాస్త్రము నిరర్థకమాయెను. న్యాయము ఎన్నడును జరగకుండా మానిపోయెను. భక్తిహీనులు వచ్చి నీతివరులను చుట్టుకొందురు. న్యాయము చెడిపోవుచున్నది. అన్యజనులలో జరుగునది చూడుడి. ఆలోచించుడి, కేవలము విస్మయమునొందుడి. ఆదినములలో నేనొక కార్యము జరిగింతును. అలాగు జరుగునని ఒకడు మీకు తెలిపినను మీరతనిని నమ్మకయుందురు.** ప్రతిదినము హబక్కూకు తన చుట్టూఉన్న పరిస్థితులలో అవినీతి, హింస, పాపము మరియు తనచుట్టూ ఉన్నవారి దుష్టత్వమును చూచుచున్నాడు. అందుచేత ఆయన దేవునికి ఈవిధముగా మొర పెట్టుచున్నాడు. ప్రభువా నీవు నా మొర వినకయుందువు. ఎంతకాలము నేను నీకు మొర పెట్టాలి. నీ న్యాయములు ఎక్కడ ఉన్నవి. వీటన్నిటి విషయమై ఏదైనా క్రియ ఎప్పటికి చేసెదవు? అని మొర పెట్టినపుడు ఆ దినములలో నేనొక క్రియ చేసెదను. నేను చేయుదానిని ఖచ్చితముగా నీకు తెలియజేసినను నీవు నమ్మకయుందువు అని దేవుడు హబక్కూకు సెలవిచ్చాడు.

ప్రస్తుతదినములలో కూడా దేవుడు ఇదే క్రియను చేయుచున్నాడు. హబక్కూకు వంటివారు ఈదినములలోను ఉన్నారు. వారందరు హింసను, అవినీతిని, పాపమును మరియు తమచుట్టూ ఉండిన దుష్టత్వమును చూచుచున్నారు. వారు చూచినా చూడకపోయినా, నమ్మినా నమ్మకపోయిన దేవుడు అద్భుతకార్యమును ఈ దినములలో ఈ భూమిమీద చేయుచున్నాడు. దానికి సంబంధించిన అవగాహనను మరియు దాని రుచిని గ్రహించుటకు మనకు అనుగ్రహించబడినది. ఆయన మహిమ కొరకు మన ద్వారా అద్భుతకార్యములను చేయుచున్నాడు. **ఆయన దేనినైనా మార్చగలడు. మరియు దేనినైనా చెయ్యగలడు.** దాని ప్రతిఫలములను మనము చూచుచున్నాము. ఆయన కార్యములు వివిధస్థాయిలలో జరుగుచు, ఈ భూమిమీద అద్భుతములు చేయుట ద్వారా దేవుడు మార్పును తెస్తున్నాడు.

ఆయన ఎలాగున దానిని చేయుచున్నాడు. ఆయన మనుష్యుల ద్వారా క్రియను చేయుచు, మనుష్యుల ద్వారా దానిని సృష్టించుచున్నాడు. ఆయన సృష్టించుట మానలేదు. ఆయన సృష్టించుటకు ఇష్టపడుచున్నాడు. ఆయన సమస్యలను మరియు తుఫానులను సృష్టించుచున్నాడు. అలాగే అందమైన అడవిపూవులను కూడా సృష్టించుచున్నాడు. ఆయన ఆది కాండము మొదటి అధ్యాయములో సృష్టిని సృష్టించిన తరువాత 31వ వచనములో **దేవుడు తాను చేసినది యావత్తును చూచినపుడు అది చాలా మంచిదిగా ఉండెను. అస్తమయమును, ఉదయమును కలుగగా ఆరవదినమాయెను.** మరియు ఆది 2:1–3 నందు **ఆకాశమును, భూమియు వాటిలోని సమస్త సమూహములను సంపూర్తి చేయబడెను. దేవుడు తాను చేసిన తన పని ఏడవదినములోగా సంపూర్తిచేసి పనిఅంతటి నుండి ఏడవ దినమున విశ్రమించెను. కాబట్టి దేవుడు ఏడవదినమును ఆశీర్వదించి, పరిశుద్ధపరచెను. ఏలయనగా దేవుడు తాను చేసినట్టియు, సృజించినట్టియు తన పని అంతటి నుండి విశ్రమించెను. దేవుడు తాను సృష్టించిన అంతటిని చూచి ఇది మంచిది అని పలికెను.** కాని మొదటి భాగములో నేను మీతో పంచుకొనినట్లుగా దేవుడు తాను చేసిన దానిని మాత్రమే చూచుట లేదుగాని, తాను సృజించిన అంతటియొక్క అంతిమ ఫలమును చూచుచున్నాడు. (దానినే అమలులో పెట్టియున్నాడు). ఆయన సమాప్తమైనదని ప్రకటన చేయుచున్నాడు. (ఫలితము / సంపూర్తియైన సృష్టి) యెషయ 46:10లో చెప్పబడినట్లుగా **నా ఆలోచన నిలుచుననియు, నా చిత్తమంతయు నెరవేర్చుకొనెదననియు చెప్పుకొనుచు ఆదినుండియు కలుగబోవు వాటిని తెలియజేయుచున్నాను.** ఆయన చేసిన సృష్టి అంతటి యొక్క అంతిమ ఫలితమును బట్టి అది ఆయన చేసినట్లు అమలు జరుగుచుండుటను బట్టి **దేవుడు ఇది మంచిదని ప్రకటించెను.**

దేవుడు నిన్ను తన స్వరూపమందు నిర్మించిన తరువాత నిన్ను తన పోలిక

చొప్పున తయారు చేయవలెనని మొదటి నుండి ఆయన ప్రణాళికగా ఉండుటకు గల కారణం ఏమిటి? దేవుడు తననుతాను నిజముగా ఇష్టపడుచున్నాడు. దీనిని చేయుటకు మనలో నుండి జనములను ఆయన బయటకు పంపవలెను. మనలో ఉన్న చీకటితో ఆయన పని సంపూర్తియైనపుడు ఆయన శక్తి మరియు అభిషేకము ధారాళముగా మనపైకి వచ్చును. దేవునికి మహిమ కలుగుగాక!

దేవుడు ఈదినములలో సియోను ద్వారా సృష్టించుచున్నాడు. సియోనులో నుండి శాసనములను ఆయన చేసి ఈ శాసనములు ఆయన ఆలోచనలుగా లోకములోనికి వెళ్ళుచున్నవి. దేవుడు ఇక్కడ మాట్లాడుచూ మరియు ఆయన మాట్లాడి శాసించినవాటి నెరవేర్పును మనలోను మరియు మన ద్వారాను జరుగుట చూచుచున్నాము. దేవుడు మన ఆత్మ ద్వారా చేసిన క్రియ యొక్క ఫలితమును మనము చూచియున్నాము. దేవుడు ప్రస్తుతము ఆత్మలో క్రియను చేయుచున్నాడు.

నేనొక ఉదాహరణను మీకిచ్చుచున్నాను. కొన్ని సంవత్సరాల క్రితము రష్యాలో దేవుడు కమ్యునిజంతో ఆయన పనిచేసినపుడు మొదట అక్కడ ఉన్న నాయకులు మరియు మనుష్యులు ఆలోచనలలో ఆయన మొదట క్రియ చేసియున్నాడు. అక్కడ మనుష్యుల ఆలోచనలు వారికి బలమును చేకూర్చుచున్నవి. హిత్తీయులు, అమోరీయులు, పెరిజ్జీయులు, యెబూసీయులు మరియు అనేక ఇతర జాతులతో మొదట ఇశ్రాయేలీయులు పోరాడవలసి యున్నది. ద్వి.కా. 20:17 నందు దేవుడు ఈవిధముగా చెప్పియున్నాడు. **అయితే నీ దేవుడైన యెహోవా స్వాస్థ్యముగా నీకిచ్చుచున్న** జనములలో ఊపిరిగలదానిని బ్రతుకనియ్యకూడదు. వీరు అనగా హిత్తీయులు, అమోరీయులు, కనానీయులు, పెరిజ్జీయులు, హివ్వీయులు, యెబూసీయులు అనువారు. కారణం ఏమిటంటే వారు ఇశ్రాయేలీయులకు వాగ్దానము చేసిన దేశమును స్వాధీనము చేసుకొనుటయే కాకుండా వారు అదృశ్యమైన రాజ్యమును స్వాధీనం చేసుకొని మరియు ఇశ్రాయేలీయులలో అననుకూల ఆలోచనలను రేకెత్తించుచున్నారు.

ముందు చెప్పబడిన అనేక జనములవలె రష్యాలో కమ్యునిజాన్ని స్థాపించిన కారల్ మార్క్స్, లెనిన్, స్టాలిన్ మరియు ఇతరులు అననుకూల తలంపులను ప్రజలలోనికి చొప్పించుట ద్వారా అదృశ్యప్రపంచమును స్థాపించుచున్నారు. ఎఫెసీ 4:12 నందు **"ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాధులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము.** రష్యా దేశమును ఇంతకుముందు పరిపాలించిన పాలకులు ఇంకను అదృశ్యమైన ప్రపంచములో పరిపాలన చేయుచున్నారు.

కమ్యునిష్టు సిద్ధాంతము అంతం కావాలని ప్రపంచములోని పరిశుద్ధులు సంవత్సరముల తరబడి ప్రార్ధన చేసియున్నారు. కాని కమ్మునిష్టు సిద్ధాంతము పతనము కాకుండుటకు గల కారణం అదృశ్యలోకములో నున్న ఆ సిద్ధాంత నాయకుల ఆలోచనలు నిజజీవితములోని వ్యక్తుల మనస్సులను ప్రభావితము చేయుచున్నవి అని దేవుడు నాకు చూపించినాడు. సంవత్సరములు తరబడి వారి ఆలోచనలను ప్రజల మనస్సులలో చొప్పిస్తూ వారి రాజ్యమును పరిపాలించియున్నారు. ఇప్పుడు దేవుడు చెప్పుచున్నాడు, నా కుమారుల ద్వారా క్రియ చేయుదును గాని నేను కార్యము చేయునపుడు మొదట నావలె లేని ప్రతి శక్తిని పారద్రోలి విరగగొట్టుదునని ప్రభువు చెప్పియున్నాడు.

యిర్మియా 1:10 నందు **"పెల్లగించుటకును, విరుగగొట్టుటకును, నశింవచేయుటకును, వడద్రోయుటకును కట్టుటకును, నాటుటకును నేను ఈ దినమున జనములమీదను నిన్ను నియమిం చియున్నాను" అని యెహోవా పలికియున్నాడు.** మరొకమాటలో నేను నీ ద్వారా మార్పును తేవాలని ఆశించుచున్నాను అని ప్రభువు చెప్పుచున్నాడు. మీరు ఈ రాజ్యములలో ప్రవేశించి నాతో కలిసి వీటిని మీరు పరిపాలించాలని ఆశ కలిగియున్నానని దేవుడు చెప్పుచున్నాడు. అటువంటి పరిపాలన మన ద్వారా జరగాలంటే మొదట మనసు అనే రాజ్యంలో ఉన్న ప్రతివిధమైన అడ్డంకులను వేళ్ళతో పెరికి, విరగగొట్టాలి.

రష్యా దేశంలో నున్న పరిస్థితిని అదుపులో పెట్టుటకు ప్రపంచనలుమూలలో నున్న తన కుమారులను ఆత్మీయ లోకములో ఉంచి అక్కడ నుండి రష్యాదేశమునకు పంపి **అక్కడున్న కమ్యునిష్టు సిద్ధాంతమును వేళ్ళతో పెకలించి మరియు క్రిందికి పడద్రోసి మరియు దానిని నిర్మూలన చేసి దేవుని రాజ్యమును స్థాపించి కట్టుటకు పంపెను.** అనగా అక్కడ మార్పును తెచ్చుటకు మరియు కమ్యునిజమును ఆయన మాకు చూపించి రాబోయే రెండు నెలలలో కమ్యునిజం పడిపోవుటను మీరు చూచెదరు అని మరియు ఇది జరుగునపుడు మూడు దినములలోగా ఇది పూర్తగును అని దేవుడు మాకు చెప్పియున్నాడు. ఆయన చెప్పినట్లు ఖచ్చితముగా అలాగున జరిగెను. వారు

సంవత్సరముల తరబడి కమ్యునిష్టు నియంత్రణలో జీవించియుండుటను బట్టి భయము మరియు ఒకవిధమైన ఆలోచనలో ఎక్కువ కాలం జీవించి యుండుటను బట్టి వారిప్పుడు ఏమి చేయవలెనో అర్ధంకాని స్థితిలో ఉన్నారు. కమ్యునిష్టు రాజ్యము పడిపోయినప్పటికిని, రష్యా ముక్కలయిపోయినప్పటికిని సోవియట్ యూనియన్ అంతరించినప్పటికిని వారి జీవితమందు తరములబడి మానవుడు వారిని నియంత్రించి పరిపాలించిన కారణాన స్వేచ్ఛ అనగా ఏమిటో తెలియదు. ఇపుడు వారిముందున్న అవకాశములు స్వేచ్ఛను వారికి క్రొత్తవిగాను తెలియనివిగాను ఉండి వారి మనస్సును కలతపెట్టేవిగాను ఉన్నవి. ప్రస్తుతము వారికి కావలసినది దేవుని రాజ్యమును గూర్చిన వర్తమానము. వారి మనస్సులు మారి నూతన పర్చబడాలి. కాని ఇది క్రీస్తులోను మరియు క్రీస్తు ద్వారా మాత్రమే నెరవేరును.

చాలా సంవత్సరముల నుండి చాలా సందర్భాలలో రష్యాదేశంలో జరిగినట్లు దేవుడు చేయుచున్నాడు. ఆత్మ ద్వారా దేవుడు అద్భుతములు మరియు బలమైన కార్యములను చేయుచు, ఆయన చేసిన దాని అంతిమ ఫలితములను మనము చూచునట్లుగా బయలుపరచుచున్నాడు. ప్రతిసారి దేవుడు చేసిన దాని ఫలితమును చూడలేము. దేవుడు చేసిన దాని ఫలితమును చూచుటకు కొన్నిసార్లు నెలలు లేక సంవత్సరములు పట్టును. అలా అని అది జరుగుట లేదని అర్ధం కాదు. అది ఎలాగున జరగవలెనో లేక ఎప్పుడు జరగవలెనో అని మనము తలంచినట్లుగా కాక దేవుడు ఖచ్చితమైన సమయంలో అది జరుగును. దేవుడు మనవలె సమయ పరిధిలో ఉండియుండలేదు. మనము నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును గూర్చి మనము అదృశ్యమైనవాటి రుజువును గూర్చి కనిపెట్టవలసిన అవసరత లేదు. మనము దృశ్యము లేక చూపు ద్వారా కాక విశ్వాసము ద్వారా జీవించవలయును. దేవుని చిత్తప్రకారము జరగవలసినది జరిగినపుడు అది మన ఆత్మ ద్వారా వారములు, నెలలు లేక సంవత్సరముల యందు దేవుడు మనకు చూపించినదానిని ఆయన జ్ఞాపకము చేయును.

యెహోషువ 3:7 నందు **“అప్పుడు యెహోవా యెహోషువతో ఇట్లనెను. నేను మోషేకు తోడై యుండినట్లు నీకును తోడై యుండెదనని ఇశ్రాయేలీయులందరు ఎరుగునట్లు నేడు వారి కన్నుల యెదుట నిన్ను గొప్ప చేయ మొదలు పెట్టెదను” అని చెప్పెను.** యెహోషువ అనగా యెహోవా రక్షకుడు, విడుదల చేయువాడు అని అర్ధము. ఇతరులెవ్వరూ కాక యెహోవా మాత్రమే మహిమను పొందుటకు అర్హుడు అని ప్రభువు చెప్పుచున్నాడు. యెహోషువ ద్వారా క్రీస్తు మాత్రమే ప్రజలను రక్షించగలడు అని దేవుడు చెప్పుచున్నాడు.

యెహోషువా 3:9నందు **“కాబట్టి యెహోషువ మీరు ఇక్కడికి వచ్చి మీ దేవుడైన యెహోవా మాటలు వినుడని ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించి వారితో ఇట్లనెను. సర్వలోకనాధుని నిబంధన మందసము మీకు ముందుగా యోర్దాను దాటబోవుచున్నది. గనుక జీవముగల దేవుడు మీమధ్యనున్నాడనియు ఆయన నిశ్చయముగా మీయెదుట నుండి కనానీయులను, హిత్తీయులను, హివ్వీలను, పెరిజ్జీయులను, గెర్గెషీయులను, అమోరీయులను, యెబూశీయులను వెళ్ళగొట్టుననియు దీనివలన మీరు తెలుసుకొందురు.** పైన చెప్పిన దేశముల పేర్ల అర్ధములు పరిశీలించినట్లయితే అవన్నియు దేవుని ప్రజల హృదయములలో ఉండే ఆలోచనలకు సాదృశ్యముగా ఉన్నవి. ఈ రాజ్యములన్నిటిని దేవుడు కొద్దికొద్దిగా మన మనసుల నుండి బయటకు నెట్టుచు వాటి నుండి విడుదల మనకు కలిగినపుడు ఇతరుల మనస్సులలో ఉన్న అటువంటి ఆలోచనల నుండి వారిని విడిపించుటకు మనలను అభిషేకించెను. ప్రస్తుత దినములలో ఆయన కుమారుల ద్వారా ఇటువంటి క్రియను చేయుచున్నాడు. దేవునికి స్తోత్రము.

యెషయ 11:1–5 నందు దేవుడు చెప్పే మాటలను గమనించండి. **“యెషయ మొద్దు నుండి చిగురు పుట్టును. వాని వేరుల నుండి అంకురము ఎదిగి ఫలించును. యెహోవ ఆత్మ జ్ఞానవివేకములకు ఆధారమగు ఆత్మ, ఆలోచన బలములకు ఆధారమగు ఆత్మ తెలివిని యెహోవా యెడల భయభక్తులు పుట్టించు ఆత్మ అతనిమీద నిలుచును. యెహోవా భయము అతనికి ఇంపైన సువాసనగా ఉండును. కంటి చూపునుబట్టి అతడు తీర్పు తీర్చడు. తాను వినుదానిని బట్టి విమర్శ చేయడు. నీతినిబట్టి బీదలకు తీర్పు తీర్చును. భూనివాసులలో దీనులైన వారికి యదార్ధముగా విమర్శ చేయును. తన వాగ్దండముచేత లోకమును కొట్టును తన పెదవుల ఊపిరిచేత దుష్టులను చంపును. అతని నడుమునకు నీతియు, అతని తుంట్లకు సత్యము నడికట్టుగా ఉండును”** అని చెప్పబడి యున్నది. మరియు పదవ వచనంలో **ఆ దినమున ప్రజలకు ధ్వజముగా నిలుచుచుండు యెషయ వేరు చిగురు నొద్ద జనములు విచారణ చేయును. ఆయన**

**విశ్రమస్థలము ప్రభావముగలదగును.**

దేవుడు ఒక క్రొత్తవ్యక్తిని తయారుచేసి ఈ సమయంలో తుదిమెరుగులు దిద్దుచున్నాడని వివరించుచున్నాడు. ఇది ఆయన రూపంలో ఆయన పోలిక చొప్పున ఏర్పడే అనేకమందితో ఉండే ఒక శరీరము లేక పిలుపు. యెషయా 1:10 నందు మనము పైన చెప్పబడినటువంటి వ్యక్తులకు గురుతుగా ఉండి ఇతరులకు మరియు ఆయన రాజ్యమునకు మార్గము చూపేవారుగా ఉండాలని దేవుడు చెప్పుచున్నాడు. మరియు ఇప్పుడు క్రీస్తు వెలుగును మనలో చూచుచున్నారు గాని ప్రభువు తన పనిని మనలో సంపూర్తి చేసినపుడు ఇప్పుడు ఉన్నదానికంటే అధికమైన వెలుగును వారు చూడగలరు. వారు వచ్చి శాంతిని మరియు వారి ఆత్మలకు దేవుని విశ్రాంతిని పొందుదురు. ఆయన విశ్రాంతి మహిమగలది అని చెప్పబడియున్నది.

దేవుడు మనలోనున్న రాజ్యములను, ఊహలను, ఆలోచనలను మన మనసులో నుండి పారద్రోలే కొలదీ మనము నెమ్మదితోను, విశ్రాంతితోను నడువగలము. మరియు మనము ఆయన నెమ్మదితోను, విశ్రాంతితోను నడిచే కొలదీ మనలో నుండే ఆయన వెలుగును ఎక్కువమంది మనుష్యులు మరియు దేశములు చూడగలవు. మరియు వారు వచ్చి అదేవిధమైన నెమ్మదిని, శాంతిని వారికొరకు పొందెదరు.

అనేకమందికి పరిచర్య చేయుటకును, మరియు వారికి విడుదల కలుగజేయుటకును వారిని ఇక్కడకు తోడుకొని వచ్చుచున్నాడు. వారు సహజముగా ఎంతో దూరము నుండి వచ్చుచున్నారు. వారు ఇక్కడకు వచ్చుట ద్వారా వారి మనస్సులో ఉండే ఆలోచనలు అనే రాజ్యములు వారిలో నుండి బయటకు పారద్రోలబడి వారు దేవునిని ఆత్మతోను, సత్యముతోను ఆరాధించుటకు స్వేచ్చను కలిగియున్నారు. వారు వచ్చుట ద్వారా విడుదలను పొంది తండ్రితో ఐక్యతను పొంది అభివృద్ధిని పొంది క్రీస్తును వారి జీవితాలలో చూపించుటకు ముందుకు వచ్చుచున్నారు. దేవుడు సహజసిద్ధమైన మరియు ఆత్మీయలోకములోని దృశ్యమైన మరియు అదృశ్యమైనవారిని దేవుడు తోడుకొని వచ్చి వారిలోనున్న ప్రతివిధమైన అపవిత్రతను, తోలివేయుటకు మనలను వాడుకొనుచున్నాడు. మనము ఇంతకుముందు చెప్పబడిన రాజ్యములను దేవుని జ్ఞానమునకు వ్యతిరేకమైన ప్రతి ఆలోచనలకు సాదృశ్యముగా నున్నవి.

దేవుడు ఇశ్రాయేలీయులకు ఇచ్చిన దేశము నుండి ఇతర జాతుల వారిని బయటకు పారద్రోలమని పాతనిబంధన గ్రంథములో దేవుడు యెహోషువ ద్వారా మాట్లాడినాడు. ఈదినమున దేవుడు ఆయన వాక్యము ద్వారాను ఆయన ఆత్మద్వారాను మనలను సిద్ధపరచి ఈ భూమిపై క్రీస్తుగా ఉండి ఆయన ద్వారా మనష్యులలో ఉండే రాజ్యములను వారిలో నుండి వెళ్ళగొట్టి క్రీస్తు రూపముతోను మరియు ఆయన పోలికచొప్పున మీరు ఫలించి అభివృద్ధి పొంది, విస్తరించి భూమిని నిండించి దానిని లోబరచుకొనుడి అని చెప్పుచున్నాడు. (అనగా అన్నిటిని క్రీస్తు అధికారము క్రిందకు తెచ్చుట) సముద్రపు చేపలను, ఆకాశపు పక్షులను భూమిమీద ప్రాకు ప్రతిజీవిని ఏలుడని (పరిపాలన చేయుడి) వారితో చెప్పెను. జాయిసీ, అన్ని రాజ్యముల కంటె నిన్ను హెచ్చుగా చేసెదను అని ప్రభువు నాతో చెప్పెను.

మనలో నున్న రాజ్యములను పారద్రోలుటకు ప్రభువును మనము అనుమతించిన కొలది క్రీస్తు మనసుతో మనము అన్నిరాజ్యములకంటే ఉన్నతమైన వారముగా చేయబడి దేవుడు మీ మనసులోనున్న ఊహలు, ద్వేషాలు మరియు రాజులుకంటే నిన్ను చేరమనిన స్థలమునకు చేరినపుడు నీపై దేవుని ఆశీర్వాదాలు క్రుమ్మరింపబడి ఆయనలో స్థిరమైనవానిగా చేయు ఆ స్థలములో జీవమును, దేవుని శాంతిని కాక మరి దేనిని అనుభవించలేము.

ప్రకటన 2:26 నందు దేవుడు **నేను నా తండ్రివలన అధికారము పొందినట్లు జయించుచు అంతము వరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానిని జనులమీద అధికారము ఇచ్చెదను. అతడు ఇనుపదండముతో వారిని ఏలును. వారు కుమ్మరివాని పాత్రలవలె పగలగొట్టబడుదురు.** మనము ఇప్పుడు దీనినే చేయుచున్నాము. మనము ఆదికాండమునకు తిరిగి వెళ్ళుచున్నాము కారణం మన స్వాస్థ్యము జనులే. దేవుడు రెండు జనములను గూర్చి మాట్లాడుచున్నాడు.

మనస్సులో ఒక రూపము సృష్టించాలి అనే ఆలోచన గనుక రాకపోయినట్లయితే ఈ ప్రపంచంలో న్యూయార్కు పట్టణముగాని వాషింగటన్ పట్టణంగాని ఉండేది కాదు. మొదట మనస్సులో ఒక తలంపు ఉండాలి. తరువాతఅది ఒక రూపమును ధరించుకొనును. మరియు చివరిగా ఆ ఆలోచన మరియు రూపము నుండి మానవుడు ఒక పట్టణమును నిర్మించినాడు. జనములను మనము నిర్వచించుదాము. అనగా కనానీయులు, హిత్తీయులు, అమోరీయులు మొదలగువారు అందరు మనసులో నుండి దుష్టమరియు వ్యతిరేక ఆలోచనలకు సాదృశ్యముగా ఉన్నవి. అవి భయము, అనుమానము, అవిశ్వాసము, నియంత్రణ, గర్వము, మరియు స్వచిత్తము

అనునవి. ఇవి ఈ ప్రపంచమును, శరీర ఆశను మరియు జీవపుడంబమునకు సాదృశ్యముగా నున్నవి. కావున వీరిని పైన చెప్పబడిన జనులని లేక లోయజీవులనియు వారు ఈలోక జీవితమును జీవించుటకును, మోసములోను, నిరుత్సాహములోను మరియు దిగులుతో జీవించెదరు. అటువంటి స్థితిలో వారు ఉండవలెననియు, నిన్ను నీ మనస్సును వారి ఆధ్వర్యములోనికి తీసుకొని అదే స్థితిలో నిన్నును ఉంచుటయే వారి లక్ష్యము. నీ మనస్సును నీ ఆలోచనలు విషపూరితముచేసి నిన్ను వారి ఆధీనములోనికి తీసుకొనుట వారి లక్ష్యము.

నీ మనస్సులో ఉన్న జనములను ఊహాత్మక ఆలోచనలను సరిచేయుటకు దేవుని అనుమతించినచో,ఆయన వాక్యము ద్వారాను మరియు ఆత్మద్వారాను రూపాంతరము చెందుటకు అనుమతించినచో అప్పుడు దేవుడు నీకు ఒక బాధ్యతను అప్పగించి నిన్ను ఇతరుల ఆలోచనలనల విషయమై తీర్పు తీర్చుటకు ఉపయోగించుకొనును.

దేవుడు విడుదల పొందలసిన వ్యక్తిని నీవద్దకు తోడుకొని వచ్చునప్పుడు అతను నీవద్ద కూర్చుని ఆత్మను పొందవలసి యున్నది. క్రీస్తు వారి మనస్సులోనికి వెళ్ళి వారి జీవితములో ఆరాధిస్తున్న విగ్రహములను పడగొట్టి నాశనము చేయును. ఆ విగ్రహములు ఏవనగా భయము, ద్వేషము, అసూయ. దేవుడు వారిలోనున్న ఆ లక్షణములను సరిచేయునపుడు నిన్ను అదిమిపట్టి ఉంచే బరువులు పడిపోవుట ద్వారా నీవు ఆత్మలో ఇంకా ఎత్తునకు ఎక్కగలుగుతావు. నీలోను మరియు ఇతరులలోను ఉన్న వాటిని సరిచేయుటకు ఆయనను అనుమతించిన కొలది ఆత్మలో ఇంకా లోతునకు పోగలవు. ఆవిధముగా బలమును మరియు శక్తియు ఎన్నడును లేని విధముగా నీలో అభివృద్ధి నొందును. ఒక నూతన వ్యక్తిగా దేవుడు మనలను ఆయనతో ఐక్యత్త కలిగి యుండుటకు ఈ స్థలమునకు తోడుకొని వచ్చియున్నాడు.

1967 సం॥ ఒక శుక్రవార రాత్రి కూటములో దేవుడు మాతో చెప్పినది ఏమిటంటే నాయొక్క శాంతిని నీవు రుచిచూచినావు అని అనుకొనుచున్నావు గాని నేను నీకు ఇవ్వబోయే దానిని రుచి చూచుట ప్రారంభం కాలేదు.

దేవుడు మొదట తాను ఉపయోగించుకోబోయేవారిని మొదట విరగగొట్టి వేళ్ళతో పెళ్ళగించును. దాని ద్వారా వారు ఇతరులను విడిపించుటకు శక్తిమంతులగుదురు. నీలోనున్న వ్యతిరేక ఆలోచనలు అనే జనములను నీలో నుండి చెదరగొట్టుటకు క్రీస్తును అనుమతించినట్లయితే ఒకసారి ఆయన క్రియ చేసిన తరువాత తిరిగి నీ మనస్సు పూర్వపు ఆలోచనలతో జీవించదు. నీవు నూతన జీవితమును పొంది ప్రతిదినం దేవుని సహవాసము కొరకు కనిపెట్టుదువు. నీతోను మరియు నీచుట్టును దేవుని సన్నిధిని కలిగియుండుటకు మెలకువ కలిగియుందువు. మరియు ఏదైనా ఇబ్బంది పరచు ఆలోచనలు నీ మనస్సునందు ప్రవేశించిన వెంటనే వాటిని దహించివేయుటకు తండ్రికి అప్పగించుదువు. ఎందుకనగా దేవునితో నీకున్న సహవాసములో ఏ విషయాన్ని లేదా ఏ వ్యక్తినీ లేదా ఏ ఆలోచన కూడా జోక్యం చేసుకోవడానికి ఇష్టపడవు.

దేవుని సంతానములో కొంతమంది ఆయనను ఆత్మతోను, సత్యముతోను ఆరాధించలేకపోవుటకు కారణం లూకా 13:11-13 నందు చెప్పబడిన స్త్రీవలె వంగిపోయిన స్థితిలో ఉండియున్నారు. **"వదునెనిమిది ఏండ్ల నుండి బలహీనపరచు దెయ్యముపట్టిన ఒక స్త్రీ అచటనుండెను. ఆమె నడుము వంగిపోయి ఎంతమాత్రమును చక్కగా నిలబడలేక యుండెను. యేసు ఆమెను చూచి రమ్మని పిలిచి అమ్మా నీ బలహీనత నుండి విడుదల పొందియున్నావని ఆమెతో చెప్పి ఆమెమీద చేతులు చాచగానే ఆమె చక్కగా నిలబడి దేవుని మహిమ పరచెను"** అనగా సాతాను 18 సం॥రాలు బంధించి ఉంచెను. 18 అనగా చెర లేక బంధకములు అని అర్థము. ఆమె నడుము నేలమట్టుకు వంచబడి యున్నది. ఆమె చేయగలిగినది నేలకు ఆరాధన చేయుటయే. ఆ చూడగలిగినదంతయు మట్టి మరియు ఈలోకసంబంధ ప్రతికూల పరిస్థితులు మాత్రమే. ఆమె ఎంతమాత్రము ప్రయత్నించినను ఆ నిజదేవుని నిజమైన ఆరాధన చెయ్యలేదు. ఆమె ఎంత ప్రయత్నించినను తనను బంధించిన శక్తుల నుండి ఆలోచనలను త్రెంచుకొని విడుదల పొందలేదు.

పైన చెప్పబడిన స్త్రీవలె ఈలోక సంబంధమైన మనస్సు దేవుని ప్రజలను వంగిపోయేటట్లు చేయును. వారు దేవుని వాక్యమును, ఆత్మను బట్టి కాక వారు బంధింపబడి వారి దృష్టి ఈలోక జనములు మరియు ఆలోచనలనువైపు మళ్ళించును. ఆ స్త్రీవలె వారు హానికరమైన ఊహలలోను, ఈలోకసంబంధ ఆలోచనలోను ఉండి, వారి పంచేంద్రియములమీద ఆధారపడి నడుచుకొందురు. వారు పొందిన జ్ఞానమును మరియు యేసును రక్షకునిగా స్వీకరించిన విషయమును విసర్జించి, అవిశ్వాస మనసుతో దిగజారిన స్థితిలో నడచుచుందురు. ఆదికాండము 1:24,25 నందు చెప్పబడినట్లు అడవి జంతువులు మరియు మిగిలిన జీవరాసుల వలె ఉందురు. కొన్ని సార్లు

మానవులు అడవిమృగముల కంటే క్రిందిస్థాయిలో ఉంటున్నారు. ఆ కారణముచేత రోమా 8:19-21 నందు **దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల ఆశతో తేరిచూచుచు కనిపెట్టుచున్నది. ఏలయనగా సృష్టి నాశనమునకు లోనైన దాస్యములో నుండి విడిపించబడి దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యమును పొందెదనని నిరీక్షణ గలదై స్వేచ్ఛగా కాక దాని లోబరచినవాని మూలముగా వ్యర్థపరచబడెను.**

దృశ్యము మరియు అదృశ్యమైనవన్నిటిలోను క్రీస్తును పోలి లేని వాటిని దహించివేయుటకు క్రీస్తును అనుమతించుట ద్వారా దేవుని మహిమ ఈ భూమిని ఆవరించును. దేవుడు తన కుమారులను ఆయనవలె సంపూర్ణముగా మార్పుచేసి స్థిరపరచి, మిగిలిన మానవాళిని మరియు సృష్టిని విడుదల చేయుటకు ఉపయోగించుచున్నాడు.

మనచుట్టూ అననుకూలమైన పరిస్థితులు ఆవరించియున్నవి. ప్రపంచము అంతా ఇదే పరిస్థితిలో ఉంది. ప్రపంచ అంతము జనములతోను మరియు ఊహలతోను నిండియుండుటను బట్టి తీర్పు తీర్చబడ వలసి ఉంది. మీరు యుద్ధములను గూర్చి వాటి సమాచారములను గూర్చి విందురు అని యేసు చెప్పెను. యుద్ధములు మనస్సునందుడును. జనములు (ఆలోచనలు) ఇతరజనములతోను (ఆలోచనలు) యుద్ధము చేయుచున్నారు. ఈలోకములో సహజముగా యుద్ధములు కూడా ఉన్నవి. మానవుల హృదయములో ఆలోచనలను బట్టి వారి కుటుంబములో కలహములు చోటు చేసుకొనుచున్నవి. ఇతరులు మీ గురించి చెప్పిన సందర్భమును ఊహించుకోండి. అటువంటి ఆలోచనలతో మీ హృదయము నిండియుండినపుడు అవి నీలో విభేధములను పుట్టించును. అన్ని సమయములలోను యుద్ధములు జరుగుచున్నవి (ఏదో ఒక రూపములో) గాని దేవుడు జనములన్నిటిని(వ్యతిరేకమైన ఆలోచనలను) ఆయన వాక్యము ద్వారాను ఆత్మద్వారాను ఆయన బిడ్డలనుండి పారద్రోలుచున్నాడు.

దేవుడే నీ స్వాస్థ్యమై యున్నాడు. దానితో పాటు జనములను కూడా నీవు స్వాధీనము చేసుకొందువు. సోదరీ, జాయిసీ నీవు చెప్పేది ఏమిటి? అని నీవు అడగవచ్చు. నేనొక ఉదాహరణ చెప్పుచున్నాను. హైతీ అనే దేశంలో ఒక పాలకుడు తన ప్రజలను పరిపాలించుచున్నాడు. గాని అతని మనస్సులో అనేక పరిపాలకులు ఉన్నారు అని దేవుడు మాకు చూపించుచున్నాడు. అతని పరిపాలన ద్వారా ప్రజలను భయాందోళనలకు గురిచేయుచున్న పరిస్థితులు విషమించుట వలన అమెరికా దేశ వాడలను ఈ చిన్న దేశమునకు పంపించి మరియు అధ్యక్షునిగా క్లింటన్ (ఆయన సమయంలో)చెప్పినదేమనగా ఆ దేశపాలకులు అధికారము నుండి దిగకపోయినచో అతనికి వ్యతిరేకముగా అమెరికా యుద్ధమునకు సిద్ధపడుచున్నదని హెచ్చరిక చేసినాడు. సహజముగా ఈవిధముగా మాత్రమే అతని మనుష్యులకు వ్యతిరేకముగా చేసే అరాచకాలను అదుపులో పెట్టగలము. తర్వాత మేము దేవుని ఆత్మతో నింపబడినప్పుడు (లూకా 17:21 నందు దేవుని రాజ్యము మీ మధ్యనే ఉన్నదని) ఆయనతో సహవాసము చేయవలెననియు మరియు ఆయన ఆత్మలోను మరియు క్రీస్తు మనస్సుతోను ఏకము కావలెనని, ఆయన ఆత్మ ద్వారా ఆయన ఆలోచనలను మాకు పంపి మమ్మును హైతీ దేశమునకు పంపియున్నాడు. దేవుని ఆలోచనలు మనుష్యులను భయముతో పరిపాలించుచున్న పాలకుని హృదయములోనికి చొచ్చి అతనికి తీర్పు తీర్చినవి. హైతీ పాలకునిలో అకస్మాత్తుగా ప్రభలిన దేవుని భయము ఆత్మలో దిగివచ్చునట్లు చేసినది. అతని పదవిని వదలుకొని లొంగిపోవుట జరిగినది. తరువాత ప్రభువు ఈ విధంగా చెప్పుట మేము విన్నాము "USA ను యుద్ధము చేయుటకు అక్కడకు పంపలేదు గాని సమాధానమును కలుగజేయుటకు నేను పంపియున్నాను. సమాధానపరచువారు ధన్యులు".

ఈ కారణముచేత ప్రభువు తన కుమారులు జనములను పరిపాలించవలెనని ఆశ కలిగియున్నాడు. **"సమాధాన పరచువారు ధన్యులు. వారు దేవుని కుమారులనబడుదురు"** (మత్తయి 5:9) మనలను సమాధానపరచువారిగా ఉండాలని దానిద్వారా జనములకు సమాధానము కలుగజేసి , ఆయనను మనుష్యులు అందరు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెనని ఆయన కోరుచున్నాడు. అప్పుడు ఆయన శాంతిని ఆయన ప్రేమను అనుభవించగలరు.

హైతీ పాలకుని మనస్సులో అనేక జనములు, ఊహలు, ఒక రూపమును కలిగి యుండి ప్రజలను భయభ్రాంతులు చేయుట ద్వారా ప్రజాపరిపాలన చేయగలడు అని తలంచినాడు. గాని దేవుడు తన సమయంలో అతనికి తీర్పుతీర్చి అధికారమును అతని వద్ద నుండి తీసుకొని అతని మనస్సులో నున్న జనములపై పరిపాలనను దేవుడు తన హస్తములలోనికి తీసుకొనుట ద్వారాప్రజలకు విడుదల కలుగ చేశాడు. అయితే దేవుడు ఎవరిద్వారా ఈ కార్యము చేశాడు? ఆయన కుమారుల ద్వారా. కారణం ఏమిటి? 1కొరింధీ

10:26నందు **“భూమియు దాని సంపూర్ణతయు ఆయనవే”** ఈ విధానములో చేయడానికి ఆయన ఎన్నుకొనును.

ఎఫెస్సీ 1:3-12 నందు **“మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడునుగాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకు అనుగ్రహించబడెను. ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకుఅనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు తన చిత్తప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసరము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును, నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను. దేవున కృపామహిద్యైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తము వలన మనకు విమోచనయు అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది. కాలము సంపూర్ణమైనపుడు జరుగవలసిన యేర్పాటును బట్టి ఆయన తన దయా సంకల్పము చొప్పున తన చిత్తమును గూర్చిన మర్మమును మనకు తెలియజేసి, మనకు సంపూర్ణమైన జ్ఞానవివేచన కలుగుటకు, ఆ కృపను మన యెడల విస్తరింపజేసెను. ఆ సంకల్పమును బట్టి ఆయన పరలోకములో ఉన్నవేగాని, భూమిమీద ఉన్నవేగాని సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చవలెనని తనలోతాను నిర్ణయించుకొనెను. మరియు క్రీస్తునందు ముందుగా నిరీక్షించిన మనము తన మహిమకు కీర్తి కలుగవలెనని, దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమును బట్టి మనలను ముందుగా నిర్ణయించి, ఆయనయందు స్వాస్థ్యముగా ఏర్పరచెను. ఆయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయము చొప్పున సమస్తకార్యములను జరిగించియున్నాడు”** అని చెప్పబడినది.

ఆయన ఇచ్చిన స్వాస్థ్యమును (ఈ భూమి పునాదులు వేయబడకమునుపు తన కుమారులమైన మనలను ఆయనలో ఏర్పరచుకొని మనకు ఇచ్చిన స్వాస్థ్యమును ) ఆయన కుమారులు ఎప్పుడు స్వాధీనపరచు కొందురు? దేవుడు దాని కొరకు కనిపెట్టు చున్నాడు. ఈ సృష్టి అంతయు (దృశ్యమైనవి మరియు అదృశ్యమైనవి) కనిపెట్టుచున్నది. జయించువారు మరియు గొప్ప సాక్షిసమూహము కనిపెట్టుచున్నది కారణం హెబ్రి 11:40 నందు చెప్పబడినట్లు **“దేవుడు మనకొరకు మరి శ్రేష్టమైన దానిని ముందుగా సిద్ధపరచెను గనుక వీరు వాగ్ధాన ఫలము అనుభవింపలేదు”**

దేవునికి దూరమైన మనుష్యులు ఈలోకసంబంధమైన శాంతిని గూర్చి చూచుచుందురు. వారు ఈ శాంతిని పొందాలంటే దేవుని యొద్దకు రావాలి. కారణం వారు దానిని మరెక్కడా పొందలేరు. చాలామంది “దేవుడు ఎక్కడున్నాడు” అని అడుగుచుందురు. ఆయన నీలోనే ఉన్నాడు. ఈలోక సంబంధముగా ఉన్న మనుష్యులు దేవుని ఆత్మతో నింపబడిన మనయొద్దకు వచ్చినపుడు మనలోనున్న దేవుని వెలుగును వారు చూచెదరు. వారి మనస్సులో నుండి ఈలోకసంబంధమైన రాజ్యములకు సంబంధించిన చీకటి అంతయు బయటకు నెట్టివేయాలని ఆయన తలంచుచున్నాడు. మనము ఆత్మతో నింపబడినపుడు దేవుని శక్తి మనలో ప్రవహిస్తున్నపుడు మనష్యుల మనస్సులలోనికి చొచ్చుకొని దేవునికి వ్యతిరేకముగా లేచే ప్రతివిధమైన ఆలోచనను బయటకు పారద్రోలును. దేవుడే వాటిని పారద్రోలుచున్నాడు. దేవుని వెలుగు వారి భూమిపై ప్రకాశించుచున్నది. ఆయన సత్యముతో వారిని నడిపించును. సత్యము వారిని స్వతంత్రులనుగా చేయుచున్నది. సత్యము వారి మనస్సులో గోడలను ఏర్పరచి ఆత్మలో తగ్గింపు కలిగేటట్లు చేయుట ద్వారా వారు తమ్మునుతాము తగ్గించుకొని ఆత్మతోను, సత్యముతోను ఆయనను ఆరాధించుదురు.

ఈ శుభ వర్తమానమును గూర్చి నేను అత్యానందముతో నింపబడి యున్నాను. మన జీవితాలలో ఆయన క్రియ చెయ్యాలని ఆశ పడుచున్నాడు. (ఆయన దానిని చేయుచున్నాడు) మనకు ఇంతకుముందు ఉన్నటువంటి జనములు ప్రస్తుతము లేవు. మరియు దేవుడు మనలో మిగిలియున్నవాటిని సరిచేసి మనలో ఆయన క్రియను సంపూర్తి చేయును. మునుపటికంటే శ్రేష్టమైన స్థితిలో ప్రస్తుతము ఉండియున్నాము. కాని మన ఆత్మ నుండి బయటకు వెళ్ళలేని సమయము ఆసన్నమగుచున్నది. నీ హృదయములో ఉండే ఆలోచన ఒక అబద్దము మనసులో ఉండే సత్యమునకు సరిపడని రూపము మాత్రమే నిన్ను ఆత్మ నుండి బయటకు తెప్పించగలదు.

ఇప్పుడు మీరు నేర్చుకొనుచున్న సత్యములు మీ ఆత్మకు భారముగా ఉండినట్లయితే మీకు అర్ధమైన దానిని బట్టి స్థిరముగా ఉండుడి. ఈలోక సంబంధమైన మనస్సు దేవుని కార్యములను అర్ధం చేసుకొనలేదు. 1 కొరిందీ; 2:14 నందు

**ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరించడు. అవి అతనికి వెర్రితనముగా ఉన్నవి. అవి ఆత్మానుభవముచేతనే వివేచింపదగును గనుక అతడు వాటిని గ్రహింపజాలడు.**

దేవుడు తన ప్రభుత్వమును ఈలోకములో నెలకొల్పుచున్నాడు అనే విషయం చాలామందికి తెలియదు. ఆయన కుమారులందరిని ఏకపరచి ఒక క్రొత్తవ్యక్తిని తయారుచేయుచున్నాడు. ఆయన యేమి చేయడానికి సిద్ధపడుచున్నాడో దానిని ఇంకను మనము చూడడానికి మొదలుపెట్టలేదు.

ఒకరాత్రి దేవుడు మమ్మును లోతైన అనుభవములోనికి తీసుకొని వెళ్ళుటకు ఇష్టపడినాడు. కాని కొంతమంది వారిలో నిలిచియున్న క్రియలనుబట్టి లోతైన అనుభవములోనికి వెళ్ళలేకపోయిరి. అలాగుననే దేవుడు మనతో చిరకాలము ఉండే శాంతిని ఇచ్చుటకు సిద్ధముగా ఉండియున్నాడని చూపించినాడు. మనచుట్టూ కలత చెందించే పరిస్థితులు ఎన్నిఉన్నా దేవుడు మనకిచ్చిన శాంతి నుండి మనలను ఎవ్వరూ దూరపరచలేరు. మన ఆత్మ ఆయనలో ఐక్యపరచబడినది. మన ఆత్మ విరగగొట్టబడి క్రీస్తు మనసువలె మారినది. దేవుడు మన ఆత్మకు తుదిమెరుగులు దిద్దుచున్నాడు, ఆయన పని సంపూర్తి చేసినపుడు అత్యున్నతమైన నెమ్మదిని అనుభవించగలము.

యోహాను 5:19,20 నందు యేసు ఈ మాటలు చెప్పెను. **“తండ్రి ఏది చేయుట కుమారుడు చూచునో అదేకాని తనంతట తానుగా ఏదియు చేయనేరడు. ఆయన వేటిని చేయునో వాటినే కుమారుడును అలాగే చేయును. తండ్రి కుమారుని ప్రేమించును. తానుచేయు వాటినెల్లను ఆయనకు అగుపడుచున్నవని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మరియు మీరు ఆశ్చర్యపడునట్లు వీటికంటే గొప్ప కార్యములను ఆయనకు అగపరుచును.** మరియు యోహాను 14:12-14 నందు యేసు చెప్పు మాటలు ఏవనగా **నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాను గనుక నేనుచేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును. నాకంటే మరిగొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మీరు నా నామమున దేనిని అడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమపరచుటకై దానిని చేతును. నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును.** యేసు ఈ భూమిపై ఉండినపుడు చేసిన కార్యములను మనము కూడా చేయాలని ఆయన మనలను అడుగుట లేదు, అయితే ఆయన మానవునిగా ఉండియున్నపుడు ఆయన ఒకే ఒక వ్యక్తిగా (కుమారునిగా) ఉండినట్లు పరిమితి విధించబడినది.

యేసు తిరిగి తండ్రియొద్దకు వెళ్ళినపుడు ఆయన ఆత్మయై ఎక్కువమంది యొద్దకు వెళ్ళుటకు శక్తి కలిగియున్నాడు. ఆయన యొక్క విత్తనము (ఆయన వాక్యము మరియు ఆత్మ) ఆయన కుమారునిలో పెట్టినపుడు ఆయన అనేకమందిగా వరిల్లెను. ఇక్కడ పరిమితి విధించ బడలేదు. ఆయన కుమారులలోను మరియు కుమారుల ద్వారాను,క్రీస్తును భూమియందంతటను చూపించబడెను. యేసు తిరిగి తండ్రి యొద్దకు వెళ్ళుట ద్వారా దేవుని మహిమ భూమియందంతటను పరిమితి లేకుండా ప్రభలును. కారణం ఆయన కుమారులతోను లేక సోదరులతోను మొదటి సంతానముగా చేయబడి దేవుని రూపములోను పోలికలోను నిర్మింపబడి యున్నాడు.

ఇప్పుడు దేవుడు ఇదే చేయుచున్నాడు. యేసుకు వలెనే మనలను కూడా ఆత్మయొద్దకు తీసుకొని వెళ్ళుచున్నాడు. ఆయన మనలను అభివృద్ధి పొందునట్లు చేసి ఈ అపరిమిత ప్రపంచంలో ఆయన క్రియలు మన ద్వారా చేయుటకును తను మహిమను వెల్లడి చేయుటకును మనము అనుమతించవలెను. దేవుడు మనలను, మన మనస్సున ఏ ఆలోచనయు, ఆయన ఆత్మ నుండియు మరియు క్రీస్తు మనస్సు నుండి మనలను దూరము చేయలేని స్థానమునకు మనలను తీసుకొని వచ్చుచున్నాడు. ఊహాత్మక ఆలోచనయు, దుష్క్రియలు లేక అనుమానము మరియు అవిశ్వాసము లేక సమస్యలు, భయములు లేక కన్నీళ్లు అనేవి లేనటువంటి స్థానమది. ప్రకటన 21:4 నందు **ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును. మరణము ఇక ఉండదు. దుఃఖమైనను, ఏడ్పయినను, వేదనయైనను ఇక ఉండదు. మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనములో నుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని.**

ఒకరాత్రి ఆయన ఒక బలమైన ప్రశ్నను మమ్ములను అడిగియున్నారు. “నీకు కలిగినవన్నియు వదిలి నన్ను వెంబడించుటకు ఇష్టపడుచున్నావా? అని అడిగెను. నీవు ఒకవేళ ఆ ఒడంబడికను నాతో చేసి యుంటే నీ మనస్సులో నేను చేసినదానిని నేను సంపూర్తి చేసెదను. నేను మిమ్మును అక్కడకు తెచ్చెదను. నీకు నీవు సమర్పించుకుని సమస్తమును వదిలి నన్ను వెంబడించమని మాత్రమే నిన్ను అడుగుచున్నాను”.

ఈలోకములో తండ్రి చిత్తమును

నెరవేర్చుటకు క్రీస్తు సంపూర్తిగా తనను తాను దేవునికి సమర్పించుకొనెను. యోహాను 6:38 నందు యేసు ఈ విధముగా చెప్పెను. **నా ఇష్టమును నెరవేర్చుటకు నేను రాలేదు. నన్ను పంపినవాని చిత్తమును నెరవేర్చుటకే పరలోకము నుండి దిగివచ్చితిని.** యేసు పరలోకములో తండ్రితో కలిసి నడిచి ఉండుటను బట్టి తండ్రి ఏఏ విషయములు చేయుట చూచెనో, యేయే అద్భుతములు చేయుట చూచెనో వాటినే ఆయన చేసెను. యేసు ఈలోకములో ఏమి చేసినను, చేయగలిగినను తండ్రి చిత్తమునకు పరిమితమై తాను వదిలివచ్చిన తండ్రియొద్ద నున్న మహిమ యొద్దకు వెళ్ళుటకు ఇష్టపడుచున్నాడు. యోహాను 17:5 నందు యేసు ఈవిధముగా ప్రార్థించెను– **"తండ్రీ లోకము పుట్టకమునుపు నీయొద్ద నాకు ఏ మహిమ ఉండెనో, ఆ మహిమతో నన్ను నీయొద్ద మహిమ పరచుము.** యేసు దీనికి పరిమితమైనవాడు కాదు. యేసు యొక్క నిజమైన మహిమ ఈ భూమిమీద నడిచిన తరువాత వచ్చినది కాదుగాని ఆయన కోరుకునే మహిమ ఈ భూమి పునాదులు వేయబడకమునుపే ఉండినది. దానియొద్దకు వెళ్ళుటకు ఆయన ఆశ పడుచున్నాడు. క్రీస్తుకుండిన మహిమ తండ్రికి చెందినదే. యేసు తండ్రితో సంపూర్ణ ఐక్యతలోను, సమాధానముతోను నడిచియున్నాడు. ఈ భూమిమీద ఆయన సమాధానము అయి ఉన్నాడు కాని ఆయన వెళ్ళిన చోట్లెల్లను ఆయనను వ్యతిరేకులు చుట్టుముట్టేవారు.

ప్రస్తుతం ఇదే విషయం నిజం. యేసు సమాధానము అయి ఉన్నాడు మరియు ఆయన మన సమాధనమై యున్నాడు కాని ప్రతి దినము మనము వ్యతిరేక పరిస్థితిలు వ్యతిరేక మనుష్యులను మన చుట్టూ ఉండడం మనం చూస్తున్నాము. దేవుడు మన మనస్సును అధికమైన సమాధానములోనికి తీసుకొని వచ్చుటకు ప్రయత్నము చేయుచున్నాడు. కాని మన చుట్టూ అశాంతి కమ్ముకొని యున్నది. ప్రజలు సమస్యలలో చిక్కుకొని యున్నప్పటికి వారి సంస్కృతి, ఆచారములు, పండుగలు అనగా క్రిస్మస్ సమయంలో కొనే వస్తువులు మొదలైనవి అన్నీ నీకు అశాంతిని కలుగజేయును. మనం ఆత్మ ద్వారా నడిపింపబడుటకును మరియు దేవుని సమాధానములో నిలుచుటకును నేర్చుకొనుచున్నాము. అవిశ్వాసుల మధ్య నీవు ఉన్నప్పుడు దేవుడు నీ హృదయంలో పెట్టిన ఆలోచనను లేక ప్రోత్సాహ మాటలను వారితో పంచుకొనుట ద్వారా వారికి సహాయము చేయగలవు. మనము ఆయన శాంతిలో నిలిచియుండుటకు ప్రవేశించుచున్నాము . ఆయన కుమారుల కొరకు అధికమైన సమాధానము ఉంచబడి యున్నదని ఇదివరకే మాట్లాడుకొని యున్నాము.

హెబ్రి 4:9-11 ఈవిధంగా చెప్పబడియున్నది. **"కాబట్టి దేవుని ప్రజలకు విశ్రాంతి నిలిచియున్నది. ఎందుకనగా దేవుడు తన కార్యములను ముగించి విశ్రమించిన ప్రకారము ఆయన యొక్క విశ్రాంతిలో ప్రవేశించినవారు కూడా తమ కార్యములను ముగించి విశ్రమించును. కాబట్టి అవిధేయత వలన వారు పడిపోయినట్లుగా మనలో ఎవరును పడిపోకుండ ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్త పడుదము.** ప్రకటన 14:13 నందు చెప్పబడినట్లు **అంతట– ఇప్పటి నుండి ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులని వ్రాయుమని పరలోకము నుండి ఒక స్వరము చెప్పగా వింటిని**. **నిజమే. వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు. వారి క్రియలు వారి వెంట పోవునని ఆత్మ చెప్పుచున్నాడు.** ఈ రెండు వాక్యభాగములు మానవుని స్వచిత్తమును గూర్చియు మరియు లోక సంబంధ మనస్సును సంపూర్తిగా క్రీస్తు మనస్సు రాజ్యములోనికి మారుట అనగా నీతియు, సమాధానమును మరియు పరిశుద్ధాత్మయందలి ఆనందములోనికి మారుటను గూర్చి చెప్పబడుచున్నవి. ఎవరైతే వారి జీవితంలో జనములను, లోకమును, ఊహలను, ఆలోచనలను, ఉపదేశములను దేవుని వాక్యమునకు మరియు దేవుని ఆత్మకు సరితూగని వాటిని సరిచేయుటకు దేవుని అనుమతిస్తారో వారే దేవుని కుమారులు. దేవుని సంపూర్ణ రూపమునకు, దేవుని స్వభావములోనికి మారిన మనుష్యులను గూర్చి చెప్పబడినది.

దేవుని కుమారులు వారి కొరకు వేచియున్న విశ్రాంతిని సంపూర్తిగా ప్రవేశించినపుడు ప్రతివిధమైన వ్యతిరేకత మరియు అవినీతితో ఉన్న ఊహాత్మక ఆలోచనలు మరియు జనములు, మరణము మరియు చుట్టుముట్టే నరకము అనేవి యేవి కూడా దేవుని కుమారులమీద ప్రభావము చూపలేవు. యేసు లాజరును సమాధిలో నుండి బయటకు రమ్మని పిలిచినపుడు అతని చుట్టూ అవిశ్వాసులు ఉన్నారు. వారు లాజరు బయటకు రాడు. చనిపోయి నాలుగురోజులయినది. వాసన కొట్టుచున్నదని చెప్పియున్నారు. అక్కడున్న అననుకూల పరిస్థితులు అక్కడ జరిగే కార్యమునకు ఏవిధమైన ప్రభావం చూపలేదు, కాని యేసు తండ్రి చూపిన దానియందు స్థిరముగా ఉండి, ఆ ప్రకారం ఆయన మాట్లాడియున్నప్పుడు అక్కడ క్రియ జరిగినది. ప్రస్తుతము దేవుడు ఆయన కుమారుల ద్వారా ఇదే చేయుచున్నాడు. ఎవరైతే వారి జీవితాలలో ఉన్న దేవునికి

వ్యతిరేకమైన ఆలోచనలను సరిచేయుటకు దేవుని అనుమతించి, ఆయన స్వరూపములోనికి రూపాంతరము చెందుతారో , వారు సత్యము మరియు నమ్మకత్వమును కలిగి, ఆయన కొరకు తమ జీవితాలను సమర్పించుకొని, ఆయనను వెంబడిస్తారు.

దేవుడు మహిమపరచబడునుగాక

................................